# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 90 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 28-6-2025 | వెల : .రూ. 5.00

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## మున్సిపల్ ఎన్నికలు


# ఎందుకు ఆలస్యం.?

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- విచారణను జులై 11కి వాయిదా
- ఆరా తీసిన హైకోర్టు
- ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు

హైదరాబాద్-జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్‌ను హైకోర్టు కోరింది. మున్సిపల్ సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసిన ప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియజేయాలని ఆదేశించింది. గత మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్‌లు చర్యలు తీసుకోవడం లేదంటూ అదే మున్సిపాల్టీలోని నటరాజ్‌నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు సముందర్ పెల్లి రాజేందర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజరుసేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు

-మిగతా 2 లో






## ప్రాజెక్టులపై సర్కారు మొద్దునిద్ర..

- రిజర్వాయర్ల నిర్వహణలోఘోర వైఫల్యం
- జూరాల, మంజీరా మరమ్మతులో నిర్లక్ష్యం
- మేడిగడ్డపై కాంగ్రెస్, బీజేపీ దుష్ప్రచారం
- మంజీరాపై మౌనం దిగజారుడుతనమే
- ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనం: కేటీఆర్

హైదరాబాద్-జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ సర్కారు చేతగానితనంతో నిన్న జూరాల, నేడు మంజీర ప్రమాదంలో చిక్కుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శుక్రవారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. మంజీరాకు మరమ్మతులు చేయాలని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్‌వో) మార్చి 22న ఇచ్చిన నివేదికను నిర్లక్ష్యంగా పక్కనబెట్టడం

-మిగతా 2 లో


## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

హైదరాబాద్-జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు,

-మిగతా 2 లో





## భారత్‌తో బిగ్ డీల్..

- వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ హింట్

వాషింగ్టన్
భారత్‌తో త్వరలోనే భారీ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇప్పటికే చైనాతో ఒక వాణజ్య ఒప్పందం కుదిరిందని చెప్పారు. వైట్‌హౌస్‌లో బిగ్ బ్యూటిఫుల్ బిల్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమతో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని చూస్తున్నారన్నారు. చైనాతో నిన్ననే వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశామని తెలిపారు. కొన్ని గొప్ప దేశాలతో ఒప్పందాలు కుదరనున్నాయని చెప్పారు. ఇందులో భాగంగా

-మిగతా 2 లో



## విద్యుత్‌సంస్థల్ని అభివృద్ధి చేయండి

- డైరెక్టర్లకు పూర్తి స్వేచ్ఛ ఇస్తాం
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

హైదరాబాద్ జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో విద్యుత్ సంస్థల్ని అభివృద్ధి పథంలో నడపాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దీనికోసం విద్యుత్ సంస్థల్లో నూతనంగా నియమితులైన డైరెక్టర్లు అందరికీ పూర్తి స్వేచ్ఛ ఇస్తామన్నారు. శుక్రవారం

-మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను

# నెరవేరుస్తున్నాం

### అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

- నర్మెటలో తొలి రిఫైనరీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ
- సీఎం చేతుల మీదుగా త్వరలో ప్రారంభం
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- 50 పడకల మాతా శిశు, 150 పడకల వైద్యశాల ప్రారంభం



హుస్నాబాద్ రూరల్/ నంగునూరు
రాష్ట్రంలోనే మొదటి రిఫైనరీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మిస్తున్నామని, దాన్ని త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అండగా ఉంటామని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహతో

-మిగతా 2 లో



## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

- ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు

న్యూఢిల్లీ,
జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని

-మిగతా 2 లో

## దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పీవీ

### మాజీ ప్రధానిని స్మరించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్-జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సంద ర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్క రణలు

-మిగతా 2 లో

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా పర్యటన

- ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు



హైదరాబాద్,జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని

-మిగతా 2 లో

## ప్రాజెక్టులపై సర్కారు మొద్దునిద్ర..

(మొదటి తరువాయి)

క్షమించరాని నేరమని మండిపడ్డారు. జూరాల జలాశయం ప్రమాదంలో పడి 24 గంటలు గడవకముందే హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు అందించే మంజీరా బరాజ్‌ను కూడా ప్రమాదంలో పడేయడం కాంగ్రెస్ నేరపూరిత నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నదని దుమ్మెత్తిపోశారు.మేడిగడ్డ బరాజ్ వద్ద చరిత్రలో ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. ఇప్పుడు ఇదే తరహాలో వరద ఉధృతి పెరగడంతో మంజీరా దిగువ భాగంలోని పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. ఆప్రాన్ కొట్టుకుపోయింది. స్పిల్ వేలోని భాగాలు దెబ్బతిన్నాయి' అని పేర్కొన్నారు. దీనిపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా ముఖ్యమంత్రి మాత్రం కండ్లు తెరవడంలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురయ్యే ప్రమాదమున్నదని, డ్యామ్ ప్రమాదంలో చిక్కుకునే పరిస్థితులు ఉంటాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో మేడిగడ్డ వద్ద అంచనాకు మించి వరద రావడంతో పిల్లర్లలో పగుళ్లు వచ్చాయని చెప్పారు. ఇప్పుడు అదే తరహాలో మంజీరా ప్రాజెక్టుకు కూడా వరద పోటెత్తడంతో పిల్లర్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. మేడిగడ్డ ఘటనను అసెంబ్లీ ఎన్నికల వేళ బూతద్దంలో చూపి బీజేపీ, కాంగ్రెస్ కూడబలుక్కొని బీఆర్ఎస్‌పై బురదజల్లాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ బరాజ్‌లోని పియర్స్‌కు పగుళ్లు వస్తే నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంజీరా బరాజ్‌కు పగుళ్లు వస్తే కనీసం స్పందించకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.


## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి తరువాయి)

ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## భారత్‌తో బిగ్ డీల్..

(మొదటి తరువాయి)



(మొదటి తరువాయి)

త్వరలో భారత్‌తో ఒక భారీ ఒప్పందం జరగొచ్చని వెల్లడించారు. భారత్‌లో తాము మార్కెట్లు తెరవబోతున్నామని పేర్కొన్నారు. కాగా, తాము అన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాలనుకోవడం లేదన్నారు. వాటితో ఎలాంటి వాణిజ్యం ఉండదని స్పష్టం చేశారు. కొన్ని దేశాలకు కేవలం ఒక లేఖ పంపి.. 25, 35 లేదా 45 శాతం పన్నులు చెల్లించాలని చెబుతామన్నారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాలను వేగంగా రవాణా చేయడానికి ఒప్పందం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు.గత ఏప్రిల్‌లో భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిగాయన్నారు. అంతకుముందు పీయుష్ గోయల్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం మే 16 నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలో పర్యటించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపారు.

## విద్యుత్‌సంస్థల్ని అభివృద్ధి చేయండి

(మొదటి తరువాయి)



ప్రజాభవన్‌లో విద్యుత్ సంస్థల నూతన డైరెక్టర్లు, అధికారులతో ఆయన భేటీ అయ్యారు. ప్రస్తుతం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సహా అన్ని రకాల సబ్సిడీల కోసం దాదాపు రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తున్నామనీ, భవిష్యత్‌లో ఈ ఖర్చు రూ.17వేల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ ఒప్పందాల అమలుపై రోజువారీ సమీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ అవసరాలు, ప్రణాళికలు, పునరుత్పాదక ఇంధనం ప్రాధాన్యత తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, రెడ్కో వీసీఎమ్‌డీ అనీల తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ఎందుకు ఆలస్యం.?

(మొదటి తరువాయి)

సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను జులై 11కి వాయిదా వేశారు. ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు : హైకోర్టు తీర్పు హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి గతంలో 3.7 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. భూమిని కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవోను రద్దు చేసింది. ఐఏఎంసీ నిర్వహణకు రూ.3 కోట్ల నిధులను కేటాయింపునకు వెలువడిన మూడు జీవోలను ఆమోదించింది ఐఏఎంసీకి 3.70 ఎకరాల భూమి, నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయంగా రూ. మూడు కోట్ల చెల్లింపులకు విడుదల చేసిన మూడు జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యంకట శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే 83/1లో 3.70 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో 126ను జారీ చేసింది. ఐఏఎంసీ నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏటా రూ.3 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు 76, 6, 365ను కూడా జారీ చేసింది. వీటిని కొట్టేయాలంటూ అడ్వొకేట్లు వెంకట్రామిరెడ్డి, కోటి రఘునాథరావు వ్యక్తిగత హోదాలో పిల్స్ వేశారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో.. ల్యాండ్ రెవెన్యూ రూల్స్ 1975 నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించి భూకేటాయింపు చేసింది, ఐఏఎంసీ కంపెనీల చట్టం కింద నమోదు కాలేదు. దీని ప్రకారం కూడా భూకేటాయింపు చెల్లదు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ సంస్థకు ఉచితంగా బదిలీ చేయడానికి వీల్లేదు. నిధుల కేటాయింపు సబబే. అయితే, ఆ నిధుల కేటాయింపులను ఐదేండ్ల తర్వాత కూడా కొనసాగించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. నిధుల కేటాయింపు చేస్తున్నప్పటికీ ఐఏఎంసీ పనితీరు సంతృప్తికరంగా లేదు. గత 4 సంవత్సరాలు ఐఏఎంసీ పని తీరు ఆశాజనకంగా లేదు. ఇందుకు కేసుల పరిష్కార లెక్కలే నిదర్శనం. గత జనవరి నాటికి 15 ఆర్బిట్రేషన్ కేసులను నిర్వహిస్తే అందులో 11, మీడియేషన్ కేసులు 57కిగాను 17 చొప్పున కొలిక్కి వచ్చాయి. దీనికితోడు ఐఏఎంసీ ట్రస్ట్ బోర్డు తమ ఆస్తులను విక్రయించేందుకు వీలుగా నిబంధన 6(డి) చేర్చడం తీవ్రమైన విషయం. ఇలాంటి నిబంధన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3.7 ఎకరాలను ఉచితంగా ఇవ్వడం చెల్లదు. ప్రభుత్వం నుంచి ప్రయివేటు సంస్థ అయిన ఐఏఎంసీ శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సాయం పొందకూడదు. ఐదేండ్ల తర్వాత ఆర్థిక సాయం కొనసాగించాలో లేదో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆలోచన చేయాలి.. అని కోర్టు చెప్పింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ఎస్.సత్యంరెడ్డి వాదిస్తూ, కోట్ల రూపాయల విలువైన 3.70 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఐఏఎంసీకి కేటాయించడం దారుణం. దీనివల్ల రాష్ట్రానికి తీరని నష్టం. ప్రయివేటు ట్రస్ట్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులను కేటాయించడమేగాకుండా నిర్వహణకు నిధులు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని న్యాయవాదులు వాదించారు. ఐఏఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ, ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం భూమి/నిధులు ఇచ్చిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే.. కోర్టులపై కేసుల భారం తగ్గుతుందని, ఇందులో ప్రజాహితం ఉన్నందునే ప్రభుత్వం భూమి/నిధులు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. కోర్టులపై కేసుల పెండెన్సీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పరిష్కార వివాదానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఐఏఎంసీ ట్రస్ట్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రితోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులు ట్రస్టీలుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లోఒక్క రూపాయి దుర్వినియోగం కాలేదన్నారు. ఈ విధంగా గత జనవరి 28న జరిగిన తుది వాదనల తర్వాత పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించిం

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి తరువాయి)



కలిసి తుమ్మల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. హుస్నాబాద్‌లో రూ.82 కోట్లతో నూతనంగా నిర్మించిన 150 పడకల వైద్యశాల, రూ.11.50 కోట్లతో నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ఎన్‌బీఎస్‌యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ ల్యాబ్, ప్రసూతి విభాగంను ప్రారంభించారు. అనంతరం రూ.77.20 కోట్లతో కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా (ప్యాకేజీ -2) మార్చేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. హుస్నాబాద్‌లో హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజీ, గౌరవెల్లి ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలడిగిన పనులన్నీ మూడేండ్లలో పూర్తి అవుతాయని భరోసా ఇచ్చారు. అధికారం కోల్పోయిన వారు తమను విమర్శిస్తే అర్థం లేదని, వారి లాగా ఆకాశంలో హర్మ్యాలు కట్టి అరచేతిలో స్వర్గం చూపెట్టడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల బాగుకోసం రైతులకు నష్టం చేయడం దారుణమన్నారు. తెలంగాణ లోనే అత్యాధునిక టెక్నాలజీతో ఎక్కువ కెపాసిటీతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఆగస్టు రెండో వారం లోపు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శాతవాహన యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజీలో ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయ న్నారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్ల రోడ్డు త్వరలోనే వస్తుందని, అలాగే ఎల్లమ్మ చెరువు అభివద్ధి, ఇంజనీరింగ్ కాలేజీ, టూరిజ్ ప్రాజెక్టులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మెడికల్ కాలేజీతో పాటు 150 పడకల ఆస్పత్రినీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థులు ఇక్కడ పీజీ చదువుకునే విధంగా 50 పీజీ సీట్లు కూడా ప్రకటించారని తెలిపారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి పనుల పురోగతిపై ఆయిల్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ రిఫైనరీ ప్యాకింగ్‌కి టెండర్ పిలిచి పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ హేమావతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆయిల్ ఫెడ్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, గ్రంథాలయ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా పర్యటన

(మొదటి తరువాయి)

ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన పీవీ

(మొదటి తరువాయి)

తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం లోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారనీ, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని తెలిపారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్టు సీఎం తెలియజేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజక వర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని గుర్తుచేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

(మొదటి తరువాయి)



జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

**2025 జూన్ 28, శనివారం తెలుగు పంచాంగం**




**మాసం -పక్షం**
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
**తిథి**
తృతీయ: జూన్ 27, ఉదయం 11:19 నుండి జూన్ 28, ఉదయం 9:54 వరకు
చతుర్ధశి: జూన్ 28, ఉదయం 9:54 నుండి జూన్ 29, ఉదయం 9:14 వరకు ? ? ?
**నక్షత్రం**
పుష్య: జూన్ 27, ఉదయం 7:21 నుండి జూన్ 28, ఉదయం 6:35 వరకు
ఆశ్లేష: జూన్ 28, ఉదానం 6:35 నుండి జూన్ 29, ఉదయం 6:34 వరకు ?
**సూర్యోదయం -సూర్యాస్తమయం**
5:48 AM - 6:50 PM
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
8:25 AM - 9:40 PM
**శుభ సమయాలు**
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:53 - 12:45 ? ?
**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:03 - 10:41
యమగండం: మధ్యాహ్నం 1:57 - 3:34
వర్జ్యం: సాయంత్రం 7:22 - 8:58
గులిక కాలం: ఉదయం 5:48 -7:26
దుర్ముహూర్తం: ఉదయం 7:32 - 8:25

# పార్క్ స్థలం కబ్జాకు ప్రయత్నం





**-కాలనీవాసులు ఆందోళన**
**-జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట రుక్మిణి ఎస్టేట్స్ అసోసియేషన్ ధర్నా**

**కుత్బుల్లాపూర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పార్క్ స్థలాన్ని అక్రమంగా ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట నిరసన ధర్నా జరిగింది. కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొని అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసించారు. హుడా లేఅవుట్ పర్మిట్ నెంబర్లు 4689/ఎంపీ2/హెచ్/2000, 5945/ఎంపీ2/హెచ్/2000 కింద సర్వే నెంబర్ 218, 214/A ల్లో ఉన్న 1200 గజాల పార్క్ స్థలాన్ని అక్రమంగా 470 గజాలకు తగ్గిస్తూ కబ్జా చేసినారని వారు తెలిపారు. ఈ విషయం పట్ల ఇప్పటిదాకా అధికారులు స్పందించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఉదయం 12 గంటల వరకూ ఎలాంటి అధికారి కార్యాలయానికి రాకపోవడంతో అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రాన్ని కార్యాలయ గేటుకు తాళం వేసి కట్టిపెట్టారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు అప్పల శేఖర్, నాయకులు నాగరాజ్, రాజేశ్వర్, నర్సింలు, వీరబాబు, కుంట స్వామి, సంజీవరెడ్డి, నవీన్, బీజేపీ సీనియర్ నేత ఆకుల సతీష్, మాజీ డివిజన్ అధ్యక్షుడు పులి బలరామ్, బీజేపీ ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

**ధర్నా సందర్భంగా వారు మాట్లాడుతూ**
"మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వయంగా పార్క్ స్థలాన్ని పరిశీలించి పనులు ఆపాలని చెప్పిన అనంతరం గంటలోనే మళ్లీ తవ్వకాలు ప్రారంభించి గోడ కూల్చడం ప్రభుత్వ ఆదేశాల తుళ్ళింపే" అన్నారు. పార్క్ స్థలాన్ని ఆక్రమించేందుకు నకిలీ పత్రాలు, టీఎస్ బి-పాస్ లో ఫేక్ అనుమతులను వాడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

**అసోసియేషన్ డిమాండ్లు:**
- అక్రమ నిర్మాణాలను తక్షణమే ఆపాలి
- నకిలీ పత్రాలతో ఆక్రమణకు పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
-గోడను పునర్నిర్మించి స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి
-TS-BPASS లో జారీ చేసిన నకిలీ పర్మిట్లను రద్దు చేయాలి
-అసలైన లేఅవుట్ ప్లాన్‌ను ఆధారంగా తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి

"పబ్లిక్ పార్క్‌లను కాపాడడమే మా లక్ష్యం. ఇది ఆరోగ్య హక్కు, పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న న్యాయపోరాటం" అని అసోసియేషన్ స్పష్టం చేసింది.

# షాద్ నగర్ అభివృద్ధికి శంకర్ నాయకత్వమే బలం


**మార్పు-అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా భగత్‌సింగ్ కాలనీలో అవగాహన చైతన్యం**

**షాద్ నగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వమే మార్గదర్శిగా నిలుస్తుందని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మార్పు -అభివృద్ధి" 100 రోజుల కార్యక్రమానికి మున్సిపాలిటీ పురోగమిస్తున్న నేపథ్యంలో శుక్రవారం 22వ వార్డులోని భగత్‌సింగ్ కాలనీలో తడి-పొడి చెత్త వేర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నడికూడ సరిత మాట్లాడుతూ "ఇంట్లో శుభ్రత ఎలా పాటిస్తామో, అదే శ్రద్ధ పరిసరాల పరిశుభ్రతపై చూపాలి. చెత్తను తడి-పొడి చెత్తగా వేరు చేసి, మున్సిపల్ బండిలో వేయాలన్నది ప్రతి ఒక్కరి బాధ్యత" అని సూచించారు. పరిశుభ్రత అనేది అభివృద్ధికి దారి తీయడంతోపాటు ప్రజారోగ్యానికి ఆధారమని పేర్కొన్నారు. "ఈ ఒక్క మార్పును మనమంతా ఆచరిస్తే, షాద్నగర్ మున్సిపాలిటీ పరిశుభ్రత పరంగా రాష్ట్రంలోనే అగ్రస్థానానికి చేరుతుంది" అని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు యాదగిరి యాదవ్, గుబ్బ శీను, కాపర్తి లక్ష్మణ్, కాపర్తి రాజు, నరసింహులు యాదవ్, శ్రీనివాస్, మున్సిపల్ అధికారి వెంకట్రామ్ రెడ్డి, ఆర్పీ అనురాధ, మహిళా ప్రతినిధులు బొర్రా లక్ష్మమ్మ, లలితమ్మ, బుర్ర అరుణ, సుగుణ, లలిత్ కౌర్, బైకూర్, ఇమ్రాత్ కౌర్, హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పూరి జగన్నాథ రథయాత్ర

**-పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్నగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో జరుగుతున్న పూరి జగన్నాథ రథయాత్ర శోభాయమానంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. రథ చక్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విజయోత్సాహంగా సాగిన రథయాత్రలో వారు పాల్గొని స్వామివారికి ఘనంగా నమస్కరించారు. భక్తుల సందడి, శోభాయమయమైన అలంకరణలు, ఉత్సాహభరిత రథోత్సవం ఊరేగింపుగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ వెంకట రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, యరం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంచందర్, బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, దినేష్ సాగర్, కాట సుధీర్, మధు పాల్గొన్నారు.

# యాచారం ఎంపీడీవోగా రాధారాణి



**యాచారం, జూన్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం ఎంపీడీవో గా కె.రాధారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన నరేందర్ రెడ్డి బాధిలి పై వెళ్లడంతో అతడి స్థానంలో హైదరాబాద్ జీ హెచ్ ఎం సి కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహించిన ఆమె బదిలి పై ఇక్కడికి బదిలి పై వచ్చారు.

## తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి 21,116 రూపాయలవిరాళం అందించిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలం కాన్గుబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి 21,116/- రూపాలు నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. మారుమూల ప్రాంతాలలో నిర్మించే దేవాలయాలకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్,మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్,గోప్య నాయక్,శ్రీను నాయక్,బాలు నాయక్,రాజు నాయక్ మరియు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు 28 లోపు పొందాలి

**కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి**




**వనపర్తి,జూన్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో అడ్మిషన్లుప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఎం ఎస్ డి ఎస్ (మాథ్స్, స్టాటిస్టిక్స్, డాటా సైన్స్), బిఎస్సి (ఎంపీసీ, ఎం ఎస్ సి ఎస్ , బి జెడ్ సి , ఎం జెడ్ సి ), బి ఏ ( ఈ పి పీపీ), బి కం ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను ఫారం పూర్తిగా వివరములు పొందుపరిచి ఈనెల 28 వరకు కళాశాలలోసమర్పించాల వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా వివరాల కొరకు 7995010680, 9908482839 ఫోన్ నెంబర్లను సంప్రదించారని ఆమె తెలిపారు.

# నేడు మానకొండూర్ ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**తిమ్మాపూర్, మానకొండూర్, కరీంనగర్‌లో కార్యక్రమాలు**

**మానకొండూర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు తిమ్మాపూర్ లబ్ధిదారులకు చెక్కులు, 11:30కి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్ డిసీసీ ఆఫీస్‌లో యూత్ కాంగ్రెస్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రకటించింది.

# కార్మికుడికి వేతనం ఇప్పించిన శమ శక్తి అవార్డు గ్రహీత



**గాజులరామారం, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలో ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన వేతనం కోసం న్యాయం కోరిన నాదిష్ అనే కార్మికుడికి బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి మద్దతుగా నిలిచారు. పదే పదే అడిగినా స్పందించని యాజమాన్యాన్ని కలిసి రూ.24,000 వేతనం ఇప్పించి కార్మికుడికి తోడుగా నిలిచారు. ఈ సందర్భంగా నాదిష్ మాట్లాడుతూ "న్యాయం జరిగిందన్న సంతోషం అందించడంలో రవి కీలకపాత్ర పోషించారు" అని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి

**వెల్దండ, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని యెన్నం హాస్పిటల్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్ఐ కురుమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# హెలెన్ కెల్లర్ 145వ ఘనంగా జన్మదిన వేడుకలు




**మహబూబాబాద్ , జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హెలెన్ కెల్లర్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 27న జరుపుకుంటారు. ఈ రోజు హెలెన్ కెల్లర్ మరియు ఆమె అద్భుతమైన రచనలను గుర్తుచేసుకోవడానికి గుర్తించబడింది. హెలెన్ కెల్లర్ ఒక అమెరికన్ రచయిత్రి, రాజకీయ కార్యకర్త మరియు లెక్చరర్, ఆమె అంధత్వం మరియు చెవిటితనం యొక్క ప్రతికూలతను అధిగమించింది. జూన్ 27, 1880న అలబామాలోని టస్కుంబియాలో జన్మించిన ఆమె అనారోగ్యం కారణంగా 19 నెలల వయసులో తన దృష్టి మరియు వినికిడిని కోల్పోయింది. తన అంకితభావంతో కూడిన ఉపాధ్యాయురాలు అన్నే సుల్లివన్ సహాయంతో, కెల్లర్ స్పర్శ ద్వారా కమ్యూనికేట్ చేయడం నేర్చుకుంది, బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని సంపాదించిన మొదటి చెవిటి-అంధ వ్యక్తిగా నిలిచింది. ఆమె వైకల్యాలున్న వ్యక్తులు, మహిళల ఓటు హక్కు మరియు వివిధ సామాజిక కారణాల కోసం వాదించింది. కెల్లర్ జీవితం మరియు విజయాలు చాలా మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి, స్థితిస్థాపకత మరియు సంకల్పం యొక్క శక్తిని ప్రదర్శిస్తున్నాయి. హెలెన్ కెల్లర్ 145 వ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్ జిల్లా దివ్యాంగ నాయకులు సయ్యద్ ఖాజా ఆధ్వర్యంలో దివ్యాంగులు హెలన్ కెల్లర్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో దివ్యాంగులకు వారి హక్కుల సాధన కోసం దివ్యాంగులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను గురించి అనేకమైనటువంటి ఉద్యమాలను నిర్వహించడం జరిగిందని గుర్తు చేసుకోవడం జరిగింది ఈమె ప్రపంచవ్యాప్తంగా దివ్యాంగుల యొక్క హక్కులు విభిన్న ప్రతిభవంతులైన మూగ, చెవిటి, శారీరక వైకల్యం. ఉన్నవారి సాధకబాధకాలను వారి హక్కులను వివరించిన మహిళ అలాగే దివ్యాంగుల ఆత్మవిశ్వాసం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిన మహిళా గొప్పదనాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారు మహబూబాబాద్ జిల్లా దివ్యాంగ నాయకులు సయ్యద్ ఖాజా, రేగ, పాపయ్య సమ్మెట, కృష్ణయ్య,తేజావత్ హనుమంతు నాయక్ దుగ్గి, సారయ్య ,మల్లికార్జున్ ,భాస్కర్,రవి,యుగేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి ఆలయంలో అమ్మవారి శాక్తేయ మొక్కుబడుల వేలం పాట



**కడ్తాల్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. ఆలయం ఆవరణలో అమ్మవారి శాక్తేయ మొక్కుబడులు రశీదు రుసుము వసూలు చేసుకునే హక్కుల బహిరంగ వేలం నిర్వహించిన వెలంలో ఐదుగురు పాల్గొనగా మైసిగండి గ్రామానికి చెందిన రామావత్ రాజు రూ.20,80,000, ఇరవై లక్షల ఎనభై వేలకు వేలాన్ని దక్కించుకున్నారు. దేవాదాయశాఖ పర్యవేక్షకులు మోహన్ రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహలత, ఆర్పి భాస్కర్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి. కిష్ణ సీనియర్ అసిస్టెంట్లు బి.చంద్రయ్య, జి.రాములు, శ్రీనివాసులు, ఎస్.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. అమ్మనాయక్, ఆర్. రాజు నాయక్, అమర్ సింగ్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం, కందుకూరు 12వ మండల మహాసభ

రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




**మహేశ్వరం జూన్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కేంద్రంలో ఎస్విజే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు , మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య, బాలాపూర్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులకు హాజరయ్యారు. మహేశ్వరం మండలం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల కార్యదర్శి పి. దేవేందర్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మచారి 21 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది. కందుకూరు మండలం నూతన కమిటీ కే.రాజు కందుకూరు మండల కార్యదర్శి 9 మంది కౌన్సిల్ సభ్యులు,5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక చేయడం జరిగింది. కొత్తగా ఎన్నికైన మహేశ్వరం కందుకూరు కార్యదర్శిలకు మహేశ్వరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి బి దత్తు నాయక్ విప్లవ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు.



**గజ్వేల్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ పంజాల రాజు గౌడ్ బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ వచ్చే స్తానిక ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. దానికి ఉదాహరణ ఎంపీ ఎన్నికల్లో మున్సిపాలిటీలో లీడ్ రావడమే. అ దిశగా కార్యకర్తల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్, బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, నత్తి శివకుమార్, నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, నాయిని సందీప్, మాడ్గురి నరసింహా, బార్ అరవింద్, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, పంజాల శివకుమార్ గౌడ్, గడియారం రాజేశ్వర్ చారి మరియు నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్ శ్యామ్ సుందర్ భౌతికదేహానికి ఎంపీ మల్లు రవి నివాళి

-ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులను పరామర్శించిన పార్లమెంట్ సభ్యుడు



**అచ్చంపేట, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక నేత పాస్టర్ శ్యామ్ సుందర్ రావు మంగళవారం అనారోగ్యంతో పరమపదించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని తెలిసిన నాగర్‌కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి గురువారం పాస్టర్ గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, మానసిక ఆనందాన్ని కలిగించే వారి ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీతో కలిసి పాల్గొన్నారు.

## బోనాల సందడిలో అల్ఫోర్స్ పాఠశాల


-పూజలు, నృత్యాలతో అమ్మవారికి వినూత్న అర్పణ



**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బోనాల ఉత్సవాలు శోభాయమానంగా జరిగాయి. వి. నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "బోనాలు తెలంగాణ కళాశైలికి ప్రతీక" అని ఆయన పేర్కొన్నారు.

## స్థానిక సమరం అంటే కాంగ్రెస్ పార్టీలో కలవరం

-అన్ని సర్వేలలో బి.ఆర్.ఎస్ పార్టీదే ఘన విజయం
-సీనియర్ నాయకులు మానాజీపేట మాధవరెడ్డి



**వనపర్తి,జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎన్నికలు ఏవైనా విజయం బి ఆర్ ఎస్ దే,ఎన్నికలకు కాంగ్రెస్ కలవరపడుతుంది, అన్ని సర్వేల నోట బీఆర్ఎస్ కే విజయం అని చెప్తున్నాయని రాజపేట మాజీ సర్పంచ్ మాధవరెడ్డి శుక్రవారం అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు వనపర్తి మండలంలో అప్పాయిపల్లి, కిరియా తండా,గుంత తండా గ్రామాలలోమండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పర్యటించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి మద్దతు పలకాలి అని విజ్ఞప్తి చేశారు.రేవంత్ రెడ్డి పాలనలో 545మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్ని ఉండి అల్లుని నోట్లో శని అన్నట్లు పరిపాలన చేతకాక ప్రజలను నానా ఇబ్బందిపెట్టడాన్ని నాయకులు ఖండించారు.రాబోవు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల తరపున పోరాటం చేసి సంక్షేమ పథకాలు అమలు సాధిస్తామని అన్నారు ప్రజలు కె.సి.ఆర్,రేవంత్ పాలన బేరీజు వేసుకొని ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్, మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి నాయకులు మాధవరెడ్డి, అడ్వకేట్ అశోక్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు విష్ణు యాదవ్, చిట్యాల రాము, వషరాం,బి ఆర్ఎస్, కార్యకర్తలు, గ్రామస్థులు తదీతరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి భూపతిరాజుకు ఘన స్వాగతం

ఎమర్జెన్సీ 50 ఏళ్ల స్మృతికి బీజేపీ ఆధ్వర్యంలో సభ



**శంషాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ "ఎమర్జెన్సీ – ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం" పేరిట సభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య లు కేంద్ర మంత్రి మరియు నాయకులను ఘనంగా స్వాగతించి, అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన నేతలు "ఎమర్జెన్సీ కాలం ప్రజాస్వామ్య విలువలు తీరని దెబ్బతిన్న రోజులు. ప్రజల త్యాగంతోనే ప్రస్తుత స్వేచ్ఛా వాతావరణం సంక్రమించిందని" గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేరోజు మోదీ పిలుపునిచ్చిన "అమ్మ పేరుతో చెట్టు నాటే కార్యక్రమం"లిలో భాగంగా కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో చెట్ల వెంకటేష్, హరి భూషణ్, ఎదిరా రాజు, కంచుకోట మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పరుగులు

**అదిలాబాద్‌లో 5కే 'రన్ ఫర్ హెూప్' ర్యాలీ ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



**అదిలాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన కల్పించే లక్ష్యంతో అదిలాబాద్‌లో నిర్వహించిన 'రన్ ఫర్ హెూప్' 5కే ర్యాలీకి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం జెండా ఊపి శుభారంభం చేశారు. ఇందిరాప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ చౌరస్తా, వినాయక్ చౌక్, గాంధీ చౌక్ మార్గంగా సాగింది. విద్యార్థులు, యువత, ప్రజలు, పోలీస్ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పరుగెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జీవితం అమూల్యమైనది. డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల వల్ల అనేక కుటుంబాలు నాశనమయ్యాయి. వాటి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. డ్రగ్స్ విక్రయం, వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇక యువత మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి రోజు ఒక్కగంటైనా వ్యాయామానికి, నడకకు, యోగాసనాలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత నియమాలు పాటించండి.. ప్రమాదాలు నివారించండి

**-రంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ పాండ్య**





**తుక్కుగూడ,జూన్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో విద్యుత్ వారోత్సవాలు భాగంగా తుక్కుగూడ లోని లక్ష్మి గార్డెన్ లో మామిడిపల్లి సబ్ డివిజన్ మీటింగ్ కి రంగారెడ్డి జోన్ సిఈ పాండ్య , రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఈ గోపాల కృష్ణ , లైన్స్ డిఈ , కన్స్ట్రక్షన్ డి ఈ, ఏడిఈ మామిడి పల్లి శంకర్ , మహేశ్వరం ఏ ఈ, కందుకూరు ఏ ఈ, పహాడిషరీఫ్ ఏ ఈ, బాలాపూర్ ఏ ఈ మామిడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కలపల్లి-గోకారం వాగుపై వంతెనకు శంకుస్థాపన


**ప్రజా అవసరాల నెరవేర్చే దిశగా అభివృద్ధి పనులు**



**చారకొండ, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని తుర్కలపల్లి-గోకారం గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రజా రాకపోకలకు వీలుగా, వర్షకాలంలో కనుబడే తీవ్ర ఇబ్బందులను అధిగమించే దిశగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొని భూమిపూజ చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని నేతలు పేర్కొన్నారు. వంతెన పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు వేగవంతమైన రవాణా, అత్యవసర సేవల అందుబాటు మరింత మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంపన్‌పల్లిలో బీజేపీ రచ్చబండ


**గిరిజన అభివృద్ధిలో మోదీ పాలన ధ్రువపత్రం**



**అచ్చంపేట, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 11 సంవత్సరాలు పూర్తి కావచ్చిన సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని గుంపన్‌పల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశాన్ని జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ రవి నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామ ప్రజలతో ముఖాముఖి చర్చలు చేపట్టారు. మోదీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి చేసిన కృషిని వివరించారు. ఉన్నత విద్యా స్థాయిలో అరుదైన మైలురాయిగా లిసెటపల్లి (ములుగు)లిలో కేంద్రం ప్రారంభించిన గిరిజన విశ్వవిద్యాలయం, ఏకలవ్య స్కూళ్లు, పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్పు, ఆరోగ్య భద్రత కోసం ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, జనధన్ ఖాతాలు వంటి పథకాలను నేతలు ప్రస్తావించారు. ఇలాంటి పథకాలు చదువుతో పాటు గౌరవం, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన దిశగా గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి, రాష్ట్ర నాయకులు మంగ్య నాయక్, మండికారీ బాలాజీ, గణేశ్ మోదీ, చందులాల్ చౌహాన్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి, అఖిల్ రెడ్డి, రవీందర్ నాయక్, బాలరాజు, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# కల్వకుర్తిలో బీటీ రోడ్ అభివృద్ధికి శంకుస్థాపన

**-25.60 కోట్లతో జేపి నగర్**
**-జంగారెడ్డిపల్లి బీటీ రోడ్డు పనులకు శ్రీకారం**



**కల్వకుర్తి, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జేపి నగర్ నుంచి పోల్కంపల్లి, జంగారెడ్డిపల్లి వరకు రూ. 25.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం నాడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొని నిర్మాణానికి తొలి ఇటుక వేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు సౌకర్యం కలుగుతుంది. మౌలిక వసతుల కల్పనకు ప్రతి గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు సంజీవ్ కుమార్ యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో రివ్యూ నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ జున్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో గల యం.యల్.ఏ క్యాంప్ ఆఫీస్ నందు కార్పొరేషన్ పరిధిలో గల వివిధ అంశాల పై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్న నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ ఆర్. ్ఞనేశ్వర్ డి.ఈ.ఈ శ్రీ వెంకన్న, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్రీ నాగేందర్ రెడ్డి మరియు వర్క్ ఇనస్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ సీఐగా వై. అశోక్‌రెడ్డి




**నాగర్‌కర్నూల్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లా కేంద్ర పోలీస్ స్టేషన్‌కు వై. అశోక్ రెడ్డి నూతన సీఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ కార్యాలయంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఆయన చార్జ్ స్వీకరించగా, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు న్యాయం అందించడం నా ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజలతో సత్సంబంధాలు కలిగి, వారికి అందుబాటులో ఉండేలా పోలీసింగ్ నిర్వహించేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. సేవాభావంతో పని చేస్తానని, సహచర సిబ్బందితో సౌహార్దంగా వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ కమిటీ ఆహ్వానం



**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నగరంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు హాజరవ్వాలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రివాసంలో కలిసి ఆహ్వానించారు. బోనాల సందర్భంగా జరిగే పూజా కార్యక్రమాల వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి హాజరయ్యేలా సన్నాహాలు చేసుకోవాలని ఆలయ కమిటీ తెలిపింది.

# లయన్స్ క్లబ్ నూతన భవనం ప్రారంభం



**జడ్చర్ల, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మితమైన నూతన సేవాభవనాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఈ భవనం ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "లయన్స్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం. నూతన భవనంతో సేవా కార్యకలాపాలు మరింత విస్తృతమవుతాయి. అవసరమైన వారు సకాలంలో మద్దతు పొందేలా ఈ వేదిక ఉపయోగపడాలి" అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# నూతన దుకాణ సముదాయం ప్రారంభం



**ఆమనగల్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు ఘనంగా ప్రారంభించారు. రైతులకు, వ్యాపారులకు మెరుగైన వాణిజ్య వేదికగా నిలవనున్న ఈ సముదాయం మార్కెట్ అభివృద్ధిలో మరో ముందడుగు అని నేతలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట్ గీత నరసింహ ముదిరాజ్, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి శాతవాహన క్లబ్ సేవా కార్యక్రమాలకు ప్రజల్లో ప్రశంసలు

**పుస్తకాలు, గొడుగులు పంపిణీ.. వెల్కమ్ బోర్డు ఆవిష్కరణ**




**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక సేవలో ముందుండే వాసవి శాతవాహన క్లబ్ కరీంనగర్ శుక్రవారం నాడు 'డాన్ టు డస్క్' కార్యక్రమంలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సందర్భంగా వెల్కమ్ బోర్డును ఆవిష్కరించడం, దినసరి కష్టజీవులకు గొడుగులు, పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆర్‌సీ పాత రాధా కిషన్, జోన్ చైర్‌పర్సన్ పోకల లక్ష్మీ నారాయణ, క్లబ్ అధ్యక్షుడు సముద్రాల ఆంజనీప్రసాద్, ఎలగందుల మునీందర్, ఆర్థిక కార్యదర్శి తోడుపునూరి విశ్వనాథం, సభ్యులు పాల్తేప్ కిషన్, బండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో మినీ స్టేడియానికి చొరవ

**-మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ప్రతిపాదనలు తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**హుజూరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కేంద్ర నిధులతో చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్‌తో శుక్రవారం చర్చించారు. ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం సమర్పించడంతో ప్రాజెక్ట్‌పై దృష్టి కేంద్రీకృతమైంది. ప్రతిపాదనలు జిల్లాకి పంపినట్టు కమిషనర్ తెలపగా, క్రీడాకారులకు తగిన మైదానం లేని పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్న గంగాడి, ప్రభుత్వం హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో తూర్పాటి రాజు, ఎర్రబెల్లి సంపత్ రావు, రావుల వేణు, నల్ల సుమన్, యాంసాని శశిధర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# "మత్తు" మాయలో యువత - గమ్యం తెలియని అంధకార యాత్ర!

**-డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం**





"యువత దేశ భవిష్యత్తు" అని పలువురు చెబుతుంటారు. కానీ, ఆ భవిష్యత్తే నేటి తరంలో కొందరికి అందని కలగా మిగిలిపోతోంది. కారణం మత్తు పదార్థాల వ్యసనం. మొదట హాస్యంగా మొదలయ్యే ఈ ప్రయాణం.. చివరకు నాశనాన్ని తెస్తోంది. క్లబ్‌లు, పార్టీల ముసుగులో మొదలయ్యే తప్పుడు పరిచయాలు, అసభ్య సాంఘిక వాతావరణం యువతను మత్తు గుహలలోకి తోస్తున్నాయి. ఈ మత్తులో చిక్కినవారు కుటుంబాన్ని, జీవిత లక్ష్యాల్ని మరచిపోతున్నారు. చివరకు అనారోగ్యం, నిరాశ, ఆత్మన్యూనతతో మిగిలే దుస్థితి ! ఒక్కో యువకుడు మాత్రమే కాదు, ఆయన కుటుంబం మొత్తం ఈ నాశనకర ప్రభావానికి గురవుతోంది. చదువు, ఉద్యోగం, సంబంధాలు అన్నీ మసకబారిపోతున్నాయి. మత్తు పదార్థాల వినియోగం "టైమ్‌పాస్"గా మొదలై, కొద్దికొద్దిగా రోజువారీ అవసరంగా మారి, చివరకు "లైఫ్ డిపెండెన్సీ"కి దారి తీస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో, సమస్యను కేవలం పోలీసులకు, ప్రభుత్వానికి వదిలేయడం సరైంది కాదు. ప్రతి తల్లిదండ్రి, ప్రతి గురువు, ప్రతి మిత్రుడు బాధ్యత వహించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించాలి. వింత స్నేహాలు, అనుమానాస్పద పరిపరిచయాలు, ఒత్తిడిఇవి అన్నీ మత్తుకు ముందస్తు సంకేతాలుగా చూడాలి. పాఠశాలల నుంచే మత్తు పదార్థాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలి. యువతకు సానుకూల మార్గాలను చూపించాలి. క్రీడలు, సేవా కార్యక్రమాలు, కళలతో వారి జీవితాన్ని నింపాలి. అనూహ్యంగా ఏ యువకుడైనా మత్తు బానిసై ఉంటే, అపహాస్యం చేయకుండా ప్రేమతో, సహాయంతో వెలికి తీసేందుకు ప్రయత్నించాలి.

ఒకరి జీవితాన్ని మార్చగలిగితే..ఒక కుటుంబాన్ని నిలబెట్టినట్టే.

ఒక కుటుంబాన్ని నిలబెట్టగలిగితే□ సమాజాన్ని కాపాడినట్టే. డ్రగ్స్ నిర్మూలన ఒక్క రోజు కార్యం కాదు...ఇది నిరంతర పోరాటం. ప్రతి ఒక్కరూ ఈ సంకల్పాన్ని లోనికి తీసుకోవాలి. యువతను రక్షించడమే దేశాన్ని రక్షించడమని గుర్తించాలి. ఒక్క ఒక్క ప్రయత్నం.. చీకట్లో దీపమవుతుంది.

వ్యాసకర్త
చిక్కిరి శ్రీకాంత్



# గిగ్ వర్కర్ల సంక్షేమానికి చట్టపరమైన చర్యలు

**-సచివాలయంలో ప్రెస్ మీట్‌లో మంత్రి వివేక్ హామీ**




**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చట్టపరమైన, విధానపరమైన మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది అని కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ం 'వాళ్లకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. వర్షం మధ్య జరిగిన సమావేశానికి హాజరైన గిగ్ వర్కర్లు "ధన్యవాదాలు మంత్రి గారు" అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇది మీరు ఇచ్చిన విషయాన్ని ఆధారంగా, ఈనాడు శైలిలో అతి సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా మలచిన వార్తా శీర్షిక:

**-ఆకట్టుకున్న వాసవి శాతవాహన డాన్ టు డస్క్ సేవలు**
**-వికలాంగులకు చెక్కులు, గౌరవ సత్కారాలు, సభ్యత్వాల పంపిణీ**




**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వాసవి క్లబ్ శాతవాహన ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమాన్ని ఎల్‌ఎండి వద్ద నిర్వహించారు. మానస వికలాంగులకు చెక్కులు అందించి, గరికె స్తంభం ప్రతిష్ఠ, గౌరవ సన్మానాలు, సభ్యత్వాల నమోదు చేశారు. ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-సచివాలయంలో కార్మిక శాఖ సమీక్ష సమావేశంలో మంత్రి వివేక్**



**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కార్మికుల హక్కులు, భద్రత, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడినదని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన కార్మిక శాఖ విస్తృత స్థాయి సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ప్రతి కార్మికుడి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శాఖల మధ్య సమన్వయంతో సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. అన్‌ఆర్గనైజ్డ్ వర్కర్స్, కాంట్రాక్ట్ కార్మికులు, గనుల కార్మికుల జీవన ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. సమీక్షలో శాఖ కార్యదర్శులు, ప్రిన్సిపల్ లేబర్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని కీలక అంశాలపై వివరాలు అందించారు.


# తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర పటేల్స్ సంఘం ఉపాధ్యక్షుడిగా పసుపులేటి సైదయ్య నాయుడు...



**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర పటేల్స్ అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ తెలంగాణ మున్నూరు కాపు సంఘ పటేల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేవిఆర్ ఆధ్వర్యంలో పసుపులేటి సైదయ్య నాయుడు కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కొండా పటేల్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్వి మహేందర్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం పటేల్స్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌కు వైద్య రంగంలో మరో ముందడుగు

-150 పడకల ప్రభుత్వ వైద్యశాలకు శంకుస్థాపన
-మాత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**హుస్నాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పట్టణంలో ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరిచే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోంది. ఇందులో భాగంగా రూ.82 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 150 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం రూ.11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత-శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ "మౌలిక వసతులతో కూడిన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోంది. హుస్నాబాద్ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఈ ఆసుపత్రులు కీలకంగా నిలవనున్నాయి" అని తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే విజయరమణా పర్యటన వివరాలు

జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

**పెద్దపల్లి, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శనివారం జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు, నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించనున్నారు.
**కార్యక్రమ వివరాలు:**
- జూలపల్లిలో ఉదయం 8:30కు అభివృద్ధి పనులు, 9:30కు బెనిఫిట్లు పంపిణీ
-ఎలిగేడులో ఉదయం 11:00కు పంపిణీ కార్యక్రమం
- సుల్తానాబాద్‌లో మధ్యాహ్నం 3:00కి చెక్కుల అందజేత

# "ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు లేవు"

-రసమయి ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నేతలు



**గన్నేరువరం, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలపై రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవేనని కాంగ్రెస్ నేతలు ఖండించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే అర్హులైన నిరుపేదలకే ఇళ్లు మంజూరయ్యాయి. పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరిగింది" అని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మానకొండూర్‌కు కేవలం 76 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరవగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పదకొండు నెలల్లోనే గన్నేరువరం మండలానికి 307 ఇళ్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. నిరాధార ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ కార్యకర్తకూ ఇల్లు మంజూరు చేశాం

-ఇందిరమ్మ మంజూరులో అవకతవకలు లేవన్న మానకొండూరు కాంగ్రెస్ నేతలు



**మానకొండూర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలున్నాయని చేసిన ఆరోపణలు అసత్యమని, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ గౌడ్‌కు కూడా ఇల్లు మంజూరయ్యిందని వెల్లడిస్తూ 'పార్టీలకతీతంగా అర్హులకే ఇళ్లు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై దుయ్యబడే బీఆర్ఎస్ నాయకులే గతంలో పేదలకు ఇల్లు ఇవ్వలేకపోయారు" అని అన్నారు. రసమయి బాలకిషన్ ఆరోపణలు తప్పుడు వేనని, ఆయన అసత్య ప్రచారాలపై ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు.

# తవ్విన రోడ్లను అలాగే వదిలారు!

-రేకుర్తిలో మౌలిక వసతుల కొరతపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి





**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన రేకుర్తి 19వ డివిజన్‌లో పేద ప్రజలు మౌలిక వసతుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి పైపులైన్ కోసం గత సంవత్సరం డిసెంబరులో సీసీ రోడ్లను తవ్వి వదిలేయడం వల్ల నేటికీ ప్రజలు గుంతలతో నిండిన వీధుల గుండా రాకపోకలు సాగిస్తూ తల్లడిల్లుతున్నారు. ఈ సందర్భంగా భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి నేతకాని మాట్లాడుతూ 'తవ్విన రోడ్లను పునర్నిర్మిస్తామని వాగ్దానం చేసిన కాంట్రాక్టర్ మాట అర్ధాంతరంగా నిలిచింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల రేకుర్తి ప్రజలు నిత్యం కష్టాలు పడుతున్నారు. గతంలో ఇచ్చిన హామీలన్నీ వాయిదా పడ్డాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. రేకుర్తిలో దాదాపు 70 శాతం ఎస్సీ జనాభా ఉండగా, గత 30 ఏళ్లుగా మూలికైన మార్గాలు, మోరీలేనివే. వేసిన కొన్ని సీసీ రోడ్లను కూడా తవ్వి వదిలేయడమే ఇప్పుడు సమస్యగా మారింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన చర్యలను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. "ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ దర్యాప్తు చేసి వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి" అని దుర్గం మారుతి నేతకాని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతి నిరుపేదకు ఇల్లు కల నెరవేరుస్తుంది

పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"గత ప్రభుత్వ హయాంలో ఎవరికీ ఇల్లు ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రతి అర్హునికి 'ఇందిరమ్మ' ఇల్లు మంజూరు చేస్తోంది" అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. జాఫర్ ఖాన్ పేట, ఎదులాపూర్, పెద్దరాతుపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముగ్గులు వేసి పట్టాలను అందజేశారు. జాఫర్ ఖాన్ పేటలో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, పెద్దరాతుపల్లిలో పల్లెదవాఖాన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "నిరుపేదలు స్వగృహ స్వప్నాన్ని సాకారం చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షలతో ఇంటి మంజూరుకు మార్గం సుగమం చేశారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్ర అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. భవిష్యత్తులో అక్కడ అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం" అని తెలిపారు.

# అచ్చంపేట వసతి గృహం పై ఏసీబీ తనిఖీలు

-18 రకాల రికార్డుల పరిశీలన
- అన్ని కోణాల్లో విచారణ



**అచ్చంపేట, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీలలో 2024-26 ఆర్థిక సంవత్సరాల దస్త్రాలు, వసతి గృహ నిర్వహణ, భోజన నాణ్యత, మెనూ అమలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఐదు విభాగాల అధికారులు సమగ్రంగా పరిశీలించారు.

# వికలాంగుల స్ఫూర్తికి హెలెన్ కెల్లర్ జీవితం

జయంతి వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చెవిటి, అంధురాలిగా పుట్టి ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన హెలెన్ కెల్లర్ 145వ జయంతిని పురస్కరించుకొని మలక్‌పేట నల్గొండ క్రాస్ రోడ్‌లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని హెలెన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ - "వైకల్యాలను ఎదుర్కొని జీవన విజయాన్ని సాధించిన హెలెన్ పోరాటం ప్రతి ఒక్కరికీ పాఠంగా నిలవాలి. ఆమె సేవా స్ఫూర్తి ప్రజలకు స్ఫూర్తిదాయకం. వికలాంగులు ధైర్యంతో ముందుకు సాగాలని ఆమె జీవిత కథే మాకు ఉపన్యాసం" అని పేర్కొన్నారు.

# ఘనంగా కొత్త ప్రకాశ్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు కేక్ కట్ చేసి శాలువా కప్పి సన్మానించారు. వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, కోర్టు పిపి జూలూరి శ్రీరాములు, సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, తునికి పవన్, కటకం శ్రవణ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజాల విజయ్ భాస్కర్, జి. విలాస్ రావు, కొండూరి మహేందర్ గౌడ్, గుజ్జ సతీష్, డి.వి. రమణ, చంద్రపాటి కిరణ్ కుమార్, చెప్యాల శ్రీనివాస్, కొత్త నరసింహారెడ్డి, ముని వేణుగోపాల్, గిన్నె సతీష్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా తొలి అడుగు

-హుస్నాబాద్ నియోజకవర్గ మహిళా సంఘాలకు రూ.71.30 కోట్ల చెక్కుల పంపిణీ



**హుస్నాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలోని ప్రతి రంగంలోనూ ముందుకుసాగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన మహిళా సంఘాలకు రూ.71.30 కోట్లను శుక్రవారం మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ దృష్టి. స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళా శక్తికి నూతన దిశ చూపించాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. సామూహికంగా నిలబడి, చిన్న ప్రయోజనాలుగా మొదలై పెద్ద విజయాలవైపు మహిళా సంఘాలు ప్రయాణించాలని మంత్రులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## జిల్లాలోని క్షయ, మధుమేహం వ్యాధిగ్రస్తుల వైద్య, ఆరోగ్య వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ,జూన్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లాలోని క్షయ, మధుమేహం వ్యాధిగ్రస్తుల వైద్యం, ఆరోగ్య వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మధుమేహం, క్షయ తదితర వ్యాధిగ్రస్తులు ఎలాంటి వైద్యం పొందుతున్నారు, వారికి ఇస్తున్న మందులు ఏంటి అనే పూర్తి వివరాలు ఒక పోర్టల్ లో నిక్షిప్తం ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన రికార్డు చూసి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాప్ ను తయారు చేయించారు. వనపర్తి మెడికల్ హెల్త్ రికార్డు అనే యాప్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, దీనిని ఏ విధంగా నియంత్రించాలి అనే విషయాల పై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ యాప్ పై అవగాహన కల్పించుకొని జిల్లాలోని వ్యాధి గ్రస్తుల వివరాలు నమోదు. చేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను.సూచించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ, ఈ డి.యం విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## శాతవాహన యూనివర్శిటీలో తీజ్ ఉత్సవాల సందడి

బంజారాల సంప్రదాయాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహణ



**కరీంనగర్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయంలో శనివారం బంజారా సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. వీసీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షతన, ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్ తదితరులు పాల్గొని తీజ్ ప్రాముఖ్యతను వివరించారు. "సాంస్కృతిక విలువలు, ఆచారాలను నూతన తరం అందిపుచ్చుకోవాలంటే ఇలాంటి ఉత్సవాలు అవసరం," అన్నారు అధికారులు. బంజారాల సంప్రదాయానికి ప్రతీకగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విష ప్రయోగం.. ఐదు పులులు మృతి



**బెంగళూరు–జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కర్ణాటక–కేరళ సరిహద్దుల్లో ఐదు పులులు మరణించాయి. మలై మహదేశ్వర వైల్డ్ లైఫ్ డివిజన్ లో తల్లి పులి, నాలుగు కూనలు మరణించాయి. వాటికి సమీపంలో ఓ ఆవు కళేబరాన్ని అధికారులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు విషం పెట్టడం వల్లే ఈ పులులు మృతి చెందినట్లు తెలుస్తోంది . టైగర్ రిజర్వ్ లోపల పశువులను మేపుతున్న స్థానిక ప్రజల పనే అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన పులి కొన్ని రోజుల క్రితం ఒక ఆవును చంపినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆ పగతోనే సమీప గ్రామస్థులు ఆవు కళేబరంలో విషం కలిపి పులికి ఎర వేసి ఉంటారని భావిస్తున్నారు. ఆ కళేబరం తిన్న పులులు చనిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. శవపరీక్షలో కూడా విష ప్రయోగం వల్లే చనిపోయినట్లుగా తేలిందని చెప్పారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. మూడు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రస్తుతం కర్ణాటకలో 563 పులులు ఉన్నాయి. మధ్యప్రదేశ్ తర్వాత దేశంలో రెండో స్థానంలో పులుల సంఖ్య కర్ణాటకలోనే ఉంది. ప్రభుత్వ స్థాయిలో పులుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పశుసంపదను కాపాడుకోవడానికి మృగాలపై విషప్రయోగానికి వెళ్తున్నట్లు అటవీ శాఖ గుర్తించింది.

## పచ్చదనమే ప్రాణవాయువు.... పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

–మానవుని జీవన కాలపరిమితిని పెంపొందించడమే లక్ష్యంగా
–పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో "గ్రీన్ ఇండియా,గ్రీన్ ఇండియా, డ్రీమ్ ఇండియా" ప్రాజెక్ట్

నేటి కాలంలో ప్రకృతి మార్పులు, కాలుష్యం, చెత్త పేరుతో మన పరిసరాలు నశించిపోతున్నాయి. ఈ స్థితిలో పర్యావరణ పరిరక్షణ సమితి "గ్రీన్ ఇండియా, క్లీన్ ఇండియా, డ్రీమ్ ఇండియా" అనే మూడు ప్రధాన కార్యక్రమాలతో ముందుకు వస్తూ ప్రజలకు చైతన్యం కలిగిస్తోంది.

**గ్రీన్ ఇండియా – ప్రతి ఇంటి ముందు మొక్క**
చెట్లు లేకపోతే నీడ ఉండదు. చెట్లు లేకపోతే గాలి కూడా శుద్ధిగా ఉండదు. అందుకే గ్రీన్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఇంటి ముందు మొక్కలు నాటి, వాటిని పెంచేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు అందరూ పాల్గొంటున్నారు. ఒక మొక్క నాటడం ద్వారా భవిష్యత్ పతాకాన్ని నాటుతున్నట్లే.

**క్లీన్ ఇండియా – మన ఊరే మన బాధ్యత**
ప్రతి వీధి శుభ్రంగా ఉండాలి. ప్లాస్టిక్ చెత్తకు బదులు పర్యావరణానికి మేలు చేసే వస్తువులు వాడాలి. ప్రభుత్వ కార్యాలయాల నుంచి పాఠశాలల వరకు – ప్రతి చోటా శుభ్రతపై దృష్టి పెట్టాలి. పర్యావరణ పరిరక్షణ సమితి చేపడుతున్న "క్లీన్ ఇండియా" ఉద్యమం ఇదే సందేశాన్ని ఇస్తోంది.

**డ్రీమ్ ఇండియా – యువతకో మార్గదర్శి**
భవిష్యత్ తరం లక్ష్యాలతో ముందుకు సాగాలి. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎదగాలనే ఆకాంక్ష ఉండాలి. ఆ క్రమంలో యువత కలలతో నిండిన భారత్‌ను నిర్మించాలనే లక్ష్యంతో "డ్రీమ్ ఇండియా" పథకం ముందుకొస్తోంది. విద్యార్థులలో ఆశ, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నారు.

**ప్రతి ఒక్కరి పాత్ర కీలకం**
ఈ కార్యక్రమాల విజయానికి ప్రభుత్వమే కాదు, ప్రజల సహకారం కూడా అవసరం. మన వీధిని మనం శుభ్రంగా ఉంచాలి. ఒక మొక్క మనం నాటాలి. పిల్లలకు పర్యావరణ పట్ల ప్రేమ నేర్పించాలి. చుట్టుపక్కల చెత్త కనిపిస్తే అధికారులకు చెప్పాలి. మన ఊరిని మనమే మార్చాలి.
పచ్చదనం ఉన్న గ్రామం అందంగా కనిపిస్తుంది.

శుభ్రంగా ఉన్న నగరం ఆరోగ్యంగా ఉంటుంది. కలలతో నిండిన దేశం అభివృద్ధి చెందుతుంది. ఇవన్నీ సాధించాలంటే ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. మన భూమికి మనమే బాధ్యతవహిద్దాం. మన చేతుల్లోనే భవిష్యత్తు ఉంది.

వ్యాస కర్త
నరేష్ దండు
చైర్మన్
పర్యావరణ పరిరక్షణ సమితి



## ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటించండి...


ఇందిరా పార్కు వద్ద తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ధర్నా ...




**హైదరాబాద్, జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కార్పొరేటీకరణను, కేంద్రీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించాలి అనే నినాదంతో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, శుక్రవారం హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.
కార్పొరేటీకరణను, కేంద్రీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలి. ఇంటర్నేషనల్ స్కూలు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. అన్ని ప్రాథమిక పాఠశాలలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి. ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను తక్షణమే విరమించుకోవాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమి– రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను వెంటనే నింపాలి. అనుమతులు లేని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను మూసివేయాలి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి బదులుగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను, పాలిటెక్నిక్ కళాశాలను, ఐటిఐ లను సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చే నైపుణ్యాలను నేర్పించాలి. పైన పేర్కొన్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఈ ధర్నా డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా ప్రజలందరికి సమానమైన, ప్రమాణాలు గల ఉచిత విద్యను శాస్త్రీయ పద్ధతిలో అందించే "కామన్ స్కూల్ విద్య " మరియు "కామన్ విద్య"సాధనకు జరుగుతున్న పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాలు అయినటువంటి టిపిటిఎఫ్, డిటిఎఫ్, పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు (వి), పిఏవి, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, టిఆర్ ఈఐటిఏ తదితర సంఘాలు పాల్గొన్నాయి.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన..

న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



**కోల్‌కతా–జూన్ 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతా లో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. కస్బా పరిసరాల్లో ఓ న్యాయ విద్యార్థిని పై సామూహిక అత్యాచారం జరిగింది. బుధవారం రాత్రి 7:30 నుంచి 8:50 గంటల మధ్య కాలేజ్ క్యాంపస్ లో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటి వరకూ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు విద్యార్థులు కాగా, మరో వ్యక్తి కళాశాల సిబ్బందిగా పేర్కొన్నారు. ఈ ఘటనపై కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీమ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఇది చాలా తీవ్రమైన సంఘటన అని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఇంకా పూర్తి సమాచారం తనకు అందలేదని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై బీజేపీ తీవ్ర స్థాయిలో స్పందించింది. ఈ మేరకు రాష్ట్రంలోని మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులకు భద్రత కరవైందని ధ్వజమెత్తింది.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది. ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి జీవితఖైదు విధించింది. ఈ ఘటన మరవకముందే ఇప్పుడు మరో విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది.